
# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్






**కాకినాడ, పెన్ పవర్, మార్చి 7:**కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.కాకినాడసామర్లకోట కెనాల్ రోడ్డుకు ఇరుపక్కల ఉన్న పెంటకుప్పలు, చెత్తను యంత్రాల సహాయంతో తొలగించే పనులు కొనసాగుతున్నాయి. ఇంద్రపాలెం బ్రిడ్జ్ నుంచి ప్రతాప్ నగర్ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువల్లో పేరుకుపోయిన చెత్తను రాజమహేంద్ర వరం నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన భారీ జేసీబీ సహాయంతో తొలగిస్తున్నారు. ఈ పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లాలోని అన్ని పట్టణాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాల కోసం అధిక నిధులు వెచ్చిస్తున్నామని చెప్పారు. శుభ్రం చేసిన ప్రదేశాలను ప్రజలు మళ్లీ పాడు చేయకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే ఆయా ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, మళ్లీ చెత్త వేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో జాయింట్ కలెక్టర్ వెంట ఎంహెచ్ఓ డా.పృథ్వి చరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## కార్డన్ అండ్ సెర్చ్‌పై చిర్ల జగ్గిరెడ్డి ఆగ్రహం





**రావులపాలెం పెన్ పవర్ మార్చి 8:**డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం సోమసుందర్ రెడ్డి నగర్ ప్రాంతంలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ పేరుతో నిర్వహించిన తనిఖీల్లో సామాన్య ప్రజలపై దౌర్జన్యంగా ప్రవర్తించారని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డిఆరోపించారు.తెల్లవారుజామున ఇళ్లకు వెళ్లి తలుపులు బలంగా కొట్టి వాహనాల పత్రాలు చూపించాలని ఒత్తిడి చేయడం, వెంటనే చూపించలేకపోతే జరిమానాలు విధించడం సరైంది కాదని అన్నారు. డ్రగ్స్ వ్యాపారం, దొంగ వాహనాలపై చర్యలు తీసుకోవడంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ అమాయక ప్రజలను వేధించడం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఒక బాధితుడు తన వాహనానికి పత్రాలు లేవని ఒప్పుకున్నప్పటికీ పోలీసులు ఇంటి వద్దకు వచ్చి వాహనం తీసుకెళ్లి ఫైన్ కడితేనే ఇస్తామని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశాడు. తన బిడ్డకు జ్వరం ఉండటంతో ఆస్పత్రికి తీసుకెళ్లడానికి దాచుకున్న డబ్బులతో జరిమానా కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపాడు. ఈ విషయం తెలుసుకున్న చిర్ల జగ్గిరెడ్డి ఆ బాలుడిని ఆస్పత్రికి తీసుకెళ్లి చూపించేందుకు ఆర్థిక సహాయం అందించారు.

చట్టాన్ని అమలు చేసే పేరుతో సామాన్యులను భయపెట్టడం సరికాదని, ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి ఇటువంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని చిర్ల జగ్గిరెడ్డి డిమాండ్ చేశారు.

## ర్యాలి సాంగ్ అప్ జాయ్ స్కూల్ లో సైన్స్ డే వేడుకలు





**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 7:**డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలోని సాంగ్ ఆఫ్ జాయ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన విజ్ఞాన నమూనాలను ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం ఆనందంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. ప్రవీణ్ తెలిపారు.పాఠశాల ప్రతినిధి పల్నాటి జైపాల్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో "2ఖ26 స్ట్రెంగ్త్ ఆఫ్ అన ఇంజనీర్" జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్ ఘనంగా ముగింపు



**గండేపల్లి, పెన్ పవర్, మార్చి, 7:**ఆదిత్య యూనివర్సిటీ
సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం "2ఖ26 స్ట్రెంగ్త్ ఆఫ్ అన ఇంజనీర్" మార్చి 6 మరియు 7 తేదీలలో ఘనంగా నిర్వహించి విజయవంతంగా ముగిసింది.

ఈ రెండు రోజుల టెక్నికల్ ఫెస్ట్ ను అనుబంధంగా మరియు వారి సహకారంతో నిర్వహించారు.

ఈ కార్యక్రమం డిప్యూటీ ప్రో–చాన్సలర్ శ్రీ ఎం. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, అలాగే ప్రో–వైస్ చాన్సలర్ (ఇంజనీరింగ్ & సైన్సెస్) వారి సహకారంతో, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. బి. రామమోహన రెడ్డి గారి మార్గదర్శకత్వంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో 20 ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 500 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో విజేతలకు మొత్తం ₹1,00,000 నగదు బహుమతులు ప్రకటించారు.

ఈ ఫెస్ట్ లో భాగంగా వంటి ప్రధాన సాంకేతిక పోటీలతో పాటు స్పాట్ ఈవెంట్స్ కూడా నిర్వహించారు. స్పాట్ ఈవెంట్స్ లో త్వరిత సాంకేతిక ప్రశ్నోత్తరాలు, చిన్న సాంకేతిక సవాళు,, సమస్య పరిష్కార కార్యక్రమాలు మరియు విద్యార్థుల సృజనాత్మకతను పరీక్షించే కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ పోటీలలో విద్యార్థులు నిర్మాణ నమూనాల తయారీ, భూకంప నిరోధక డిజైన్, ఫిల్ట్రేషన్ మెకానిజం ప్రదర్శనలు వంటి కార్యక్రమాలలో పాల్గొని తమ సాంకేతిక ప్రతిభ మరియు సృజనాత్మకతను ప్రదర్శించారు.

రెండు రోజుల పాటు జరిగిన ఈ జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్ విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనడంతో విజయవంతంగా ముగిసింది.

## ర్యాలి రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు




**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 7 :**డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఉపాధ్యాయులు మహిళల గొప్పదనాన్ని కొనియాడుతూ, వివిధ రంగాల్లో వారు సాధిస్తున్న అభివృద్ధిని వివరించారు. మంచి సమాజం నిర్మించడానికి స్త్రీలను గౌరవించడం అత్యంత అవసరమని పేర్కొంటూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థిని, విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. సూరిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి సహకరిస్తున్న దాతల సహకారం మరువరానిది




**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 7:**మండల పరిధి తొండవరం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు మోసుగంటి గంగయ్య మెమోరియల్ ఎడ్యుకేషన్ ఛార్టిబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మోసుగంటి వెంకటేశ్వరావు, రుద్రరాజు సీతాపతిరాజు మోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు రుద్రరాజురాజు ఆద్వర్యంలో 10వ తరగతుల విద్యార్థులకు పరీక్షా కిట్స్ అందజేసారు. ఈ సందర్భంగా మోసుగంటి వెంకటే ఈశ్వరరావు మాట్లాడుతూ ఈ స్కూలు నుంచి ఎవరైన మండల పరిధిలో ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థికి 10వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి 5వేలు బహుతి ప్రధానం చేయడం జరుగుతుందని ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు బహుమతులు అందచేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ షిప్ కు ఎంపికైన ప్రతీ విద్యార్థి కి 2వేలు చొప్పున అందచేస్తామని బుక్స్ ఉచితంగా ఇస్తామన్నారు. రుద్రరాజు సీతాపతిరాజు మోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున బహుమతులు అందచేస్తామని అలాగే విద్యార్థులు బాగా చదవాలని అద్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు అన్నారు ట్రస్ట్ ద్వారా విద్యాభివృద్ధికి కృషిచేయడం అభినమదనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. కేశవాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రావులపాలెంలో ఆపరేషన్ వజ్రప్రహార్

# పోలీసుల ప్రత్యేక తనిఖీలు

కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్







**రావులపాలెం పెన్ పవర్ మార్చి 8:**డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం కొత్త కాలనీ ప్రాంతంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమంలో భాగంగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.శనివారం రావులపాలెం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ సుంకర మురళీమోహన్, పట్టణ సీఐ శేఖర్ బాబు ఈ వివరాలను వెల్లడించారు. డ్రగ్స్, గంజాయి, సారా వంటి మత్తు పదార్థాల అక్రమ విక్రయాలు వినియోగాన్ని అరికట్టేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.మత్తు పదార్థాలు విక్రయించే వారు, వాటిని వినియోగించే వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అక్రమంగా మందుగుండు సామాగ్రి కలిగి ఉన్న వారిపై కూడా కేసులు నమోదు చేసి శిక్షిస్తామని పేర్కొన్నారు.ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులు లేదా మత్తు పదార్థాల వ్యాపారం గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతో సమాజాన్ని మత్తు పదార్థాల నుంచి రక్షిస్తామని అధికారులు తెలిపారు.

## మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

- మహిళా దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ ప్రారంభించిన ఎంపీపీ తోట రవి,




**కిర్లంపూడి,పెన్ పవర్, మార్చి 07:** మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ తోట రవి అన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులతో కలిసి మండల కేంద్రమైన కిర్లంపూడిలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని ఎంపీపీ తోట రవి ప్రారంభించారు.మహిళల సాధికారత భద్రత మరియు మహిళలు సమాన హక్కులపై అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన ఈ ర్యాలీ కిర్లంపూడి ఎంపీడీవో కార్యాలయం నుండి ప్రారంభమై ముఖ్య రహదారుల మీదుగా సాగింది.మహిళల గౌరవం,మానత్వం,భద్రతపై నినాదాలు చేస్తూ పాల్గొన్నవారు ప్రజల్లో చైతన్యం కల్పించారు.

ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షులు తోట గాంధీ మాట్లాడుతూ మహిళలకు ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు."మహిళలు సమాజానికి వెన్నెముకలాంటి వారని,వారి హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.మహిళలపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా మనమందరం ఒక్కటిగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తూము కుమార్, ఏపీఎం శరకణం వేదకుమారి,ఎంఈఓలు టి జోసెఫ్, మక్కా చిన్నారావు,ఈవోపీఆర్డి సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకీకృత కుటుంబ సర్వే మూడు రోజుల్లో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్
- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**కాకినాడ, పెన్ పవర్,మార్చి 7:**జిల్లాలో చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వేను మూడు రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శనివారం మండలాల వారీగా టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన ఆయన, అనంతరం ఆదివారం జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలో మొత్తం 7,55,812 కుటుంబాల్లో ఇప్పటివరకు 6,51,697 కుటుంబాలకు సంబంధించి 86.22 శాతం సర్వే పూర్తి అయినట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను ఈ నెల 10వ తేదీలోగా 100 శాతం పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను స్పష్టం చేశారు. పెండింగ్ ఎక్కువగా ఉన్న మండలాల్లో అధికారులు ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా వెంటనే సర్వే పూర్తి చేయాలని సూచించారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవానికి పటిష్ట ఏర్పాట్లుఈ నెల 8వ తేదీన జిల్లా మరియు నియోజకవర్గ స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్ర మాలకు స్థానిక పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు మరియు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు.ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు " రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు లక్ష మంది మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దగా, అందులో సుమారు 4 వేల మంది కాకినాడ జిల్లాకు చెందినవారని చెప్పారు. వీరి విజయాలను రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి వేడుకల్లో అభినందించనున్నట్లు పేర్కొన్నారు.

అలాగే మహిళల విద్య, ఆరోగ్యం, రక్షణ, సాధికారత రంగాల్లో సాధించిన పురోగతిని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఎంఎస్ఎంఈ యూనిట్లు, స్టార్టప్‌లు నిర్వహిస్తున్న మహిళలు, క్రీడలు, కళలలో రాణించిన మహిళలు, శక్తి యాప్ లబ్దిదారులు కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని అన్నారు.

ఈ నెల 8న ఉదయం 11:30 గంటలకు రాష్ట్ర స్థాయిలో జరిగే వేడుకలతో సమకాలంలోనే జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కూడా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్య మంత్రి సందేశాన్ని లైవ్ ప్రసారం ద్వారా అందరూ వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.వేడుకల సందర్భంగా ఎస్‌హెచ్‌జీ బ్రాండ్, లోగో ఆవిష్కరణ, మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల చెక్కుల పంపిణీ, మహిళాభివృద్ధికి వచ్చే ఏడాదికి నిర్ణయించిన లక్ష్యాల ప్రకటన వంటి కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. రాష్ట్ర స్థాయి వేడుకలకు హాజరయ్యే మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రత్యేక బస్సు రవాణా, ఆహారం, ఎస్కార్ట్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పీడీ సి.హెచ్. లక్ష్మి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆధార్ క్యాంపులు



**మండపేట. పెన్ పవర్ . మార్చి 7 :**ఆధార్ నవీకరణ కోసం పట్టణంలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నెల 9 నుంచి 13 వరకూ మరలా 23 నుంచి 26 వరకూ ఈ క్యాంపులు కొనసాగుతాయన్నారు. 15-17 సంవత్సరముల మధ్య వయసు గల విద్యార్థిని, విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ అప్డేట్ చేయించుకోవాలని ఆయన సూచించారు. 9 నుంచి 13 వరకూ హరిజనపేటలో ఉన్న శ్రీరామ హిందూ మున్సిపల్ స్కూల్ వద్ద క్యాంపులు నిర్వహిస్తామన్నారు. అలాగే మేథరపేట 10 వ స్వర్ణ వార్డు సచివాలయం వద్ద, 23 నుంచి 26 వరకూ సత్యశ్రీ రోడ్డులోని 14వ స్వర్ణ వార్డు సచివాలయం, శ్రీరామ హిందూ మున్సిపల్ స్కూల్, మేథరపేట 10 వ స్వర్ణ వార్డు సచివాలయాల వద్ద ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ శిబిరాలు పని చేస్తాయన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్





**కాకినాడ, పెన్ పవర్, మార్చి 7:**కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.కాకినాడసామర్లకోట కెనాల్ రోడ్డుకు ఇరుపక్కల ఉన్న పెంటకుప్పలు, చెత్తను యంత్రాల సహాయంతో తొలగించే పనులు కొనసాగుతున్నాయి. ఇంద్రపాలెం బ్రిడ్జ్ నుంచి ప్రతాప్ నగర్ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువల్లో పేరుకుపోయిన చెత్తను రాజమహేంద్ర వరం నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన భారీ జేసీబీ సహాయంతో తొలగిస్తున్నారు. ఈ పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లాలోని అన్ని పట్టణాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాల కోసం అధిక నిధులు వెచ్చిస్తున్నామని చెప్పారు. శుభ్రం చేసిన ప్రదేశాలను ప్రజలు మళ్లీ పాడు చేయకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే ఆయా ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, మళ్లీ చెత్త వేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో జాయింట్ కలెక్టర్ వెంట ఎంహెచ్ఓ డా.పృథ్వి చరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు









**కాకినాడ, పెన్ పవర్,మార్చి 7:**కాకినాడ కలెక్టరేట్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం, కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, జిల్లా రెవెన్యూ అధికారి టి. తిప్పే నాయక్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి. రత్నమణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎస్. రామ్మోహన్ తదితరులు హాజరయ్యారు. వారు కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ శాఖల నుంచి వచ్చిన మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని నృత్య ప్రదర్శనలు, ఆటల పోటీలలో పాల్గొన్నారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమం మొత్తం మహిళల ఆనందోత్సాహాల మధ్య సాగింది.ఈ కార్యక్రమాన్ని ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం కాకినాడ జిల్లా చైర్‌పర్సన్ చల్లా సంధ్యారాణి, జనరల్ సెక్రటరీ పి.శిరీష మరియు విమెన్ వింగ్ సభ్యులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

## నేటి మహిళలు అన్నిరంగాల్లో విజయం సాధిస్తున్నారు




**– అడిషనల్ డీఎం అండ్ హెచ్వో భరత లక్ష్మి**

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 7;** ప్రస్తుత సమాజంలో నేటి మహిళలు అన్ని రంగాల్లోనూ విజయం సాధిస్తున్నారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డీఎం అండ్ హెచ్ వో డాక్టర్ భరతలక్ష్మి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఏపీ ఎన్జీజీఓ మహిళా విభాగం అధ్యక్షురాలు రాణి అధ్యక్షతన అమలాపురం కాటన్ గెస్ట్ హౌస్ లో శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ డీఎం అండ్ హెచ్వో భరతలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో నేటి మహిళలు అన్ని రంగాల్లోనూ ముందు వరుసలో ఉంటున్నారని అన్నారు. ఆరోగ్య విషయాల్లో కూడా జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు. అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ ఎ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్య, ఉద్యోగ రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు కూడా అడుగులు వేస్తున్నారన్నారు. ఏపీ ఎన్జీజీవో జేఏసీ చైర్మన్ అధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి మహిళలు ఉద్యోగాల్లోనే కాకుండా ఉద్యమాల్లో కూడా చురుగ్గా పాల్గొంటున్నారని వివరించారు. ఇదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. అనంతరం అడిషనల్ డీఎం అండ్ హెచ్వో భరతలక్ష్మి, ట్రెజరీ ఆఫీసర్ విజయలక్ష్మి, జేఏసీ చైర్మన్ వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీవో అమలాపురం యూనిట్ సెక్రటరీ రామయ్య, ఏపీ ఎన్జీజీవో జిల్లా ఉపాధ్యక్షురాలు వై రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి విద్యార్థి విభాగం బలోపేతానికి తనవంతు కృషి చేయాలి.



**–ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.**

**కిర్లంపూడి/ పెన్ పవర్, మార్చి 07:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగంతోపాటు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయాలని వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమితులైన కత్తిపూడి గ్రామానికి చెందిన పెయ్యల రాజాను ఉద్దేశించి ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కత్తిపూడి గ్రామానికి చెందిన పెయ్యల రాజా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ముద్రగడ గిరిబాబు ఆశీస్సులతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా, కత్తిపూడిలో పెయ్యల రాజా తండ్రి పెయ్యల కృష్ణ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును సాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు వైసిపి విద్యార్థి భాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమితులైన రాజాను శాలువాతో ఘనంగా సత్కరించి,నూతన పదవితో పార్టీ బలోపేతానికి, విద్యార్థి విభాగం పురోభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శంఖవరం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల శ్రీనివాస్ యాదవ్ వైసిపి నాయకులు సకురు గుర్రాజు, చల్లా ప్రసాద్, సప్పా రాంబాబు తోపాటు పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు

# సిహెచ్సిలో మహిళా దినోత్సవం

**గండేపల్లి, పెన్ పవర్, మార్చి ,7:**గండేపల్లి, మార్చి 7: జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి డాక్టర్లు ఇతర సిబ్బంది మహిళా డాక్టర్లు మహిళా సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని దీనికి తోడు వైద్యరంగంలో మహిళల పాత్ర కీలకంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినూష, డాక్టర్ మాధురి, సిబ్బంది ఉన్నారు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

